శ్రీ రామచంద్ర మిషన్ ®
సభ్యులకు మాత్రమే

ECHOES INDIA

మే 2013 సంపుటి 6, సంచిక 3

# పూజ్య బాబూజీ మహరాజ్ 114వ జన్మదిన వేడుకలు





తిరుప్పూర్ డైమెండ్ జూబ్లీ పార్క్ లో జరిగిన పూజ్య బాబూజీగారి 114వ జన్మదిన వేడుకల ద్వారా మనపై అపరితమైన ప్రేమను కురిపించి, మాస్టరుగారు మిషన్‌ను మరో మైలురాయి దాటించారు.

సో. కమలేష్ ఇరవైఆరవ తారీకునే తిరుప్పూర్ చేరుకున్నారు. సిద్ధంగా ఉన్న కొన్ని వసతులను ఆయన ప్రారంభించారు. ఇరవైతొమ్మిదవ తారికుదాకా రోజుకు మూడు సిట్టింగులను ఇచ్చారు – ఉదయం ఆరున్నర గంటలకి, మళ్ళీ పదకొండింటికి, తిరిగి సాయంత్రం అయిదున్నర గంటలకి. ఇవేకాక ఇరవై యేడు, ఇరవై ఎనిమిదిన రాత్రి తొమ్మిది గంటలకు, వాలంటీర్లకు ప్రత్యేకంగా సత్సంగాలను నిర్వహించారు. ఆదివారం ఇరవై ఎనిమిదవ తారీకు, ఉదయం సత్సంగం అనంతరం అయిదు వివాహాలను నిర్వహించారు.

అభ్యాసులు ఇరవైఆరవ తారీకునుండీ రావటం ప్రారంభించారు. వారు అక్కడ అప్పటికే ఉన్న వాలంటీర్లతో కలిసి పనిలో నిమగ్నమైపోయారు. టెంట్లు, డైనింగ్, వంటశాల, సెక్యూరిటి, నీటి సరఫరా, శానిటేషన్, కాంటీన్, చిల్డ్రన్ సెంటర్, పబ్లికేషన్స్ అన్నీ సిద్ధమై, అభ్యాసులకు అందుబాటులోకి వచ్చేశాయి. అభ్యాసులు కూడా ఎక్కడ పని కనిపిస్తే అక్కడ, పనిలో దిగిపోయారు. ఒక చిన్నపిల్ల అన్నట్లుగా, వాలెంటీర్లందరూ తమ హృదయం నుండీ పనిచేసారు.



మన భండారాలన్నీ ఆధ్యాత్మిక తేజస్సుతో నిండిన సందర్భాలు. అవి మనకు భౌతికంగా సరళంగా ఉంటూ, ఆధ్యాత్మికంగా మహోన్నతంగా ఉండడమెలాగన్నది నేర్పిస్తాయి. ఇరవైతొమ్మిదవ తారీకున సో. కమలేష్ తన ప్రసంగంలో, దీని గురించి నొక్కిచెప్పారు. ఆయన బాబూజిగారి 'విస్పర్స్ ఫ్రం ద బ్రైటర్ వర్ల్డ్' నుండీ రెండు సందేశాలను చదివి, మానవ పునరుద్ధారణ అనే ఈ మహాయజ్ఞంలో, అభ్యాసి పాత్రను గురించి వివరించారు.





ఇరవైతొమ్మిదవ తారీకున, మరుసటి రోజు మాస్టరుగారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభ్యాసుల్ని ఉద్దేశించవచ్చని చెప్పగానే, అందరి వెుహాలలో ఆనందం ప్రస్ఫుటంగా కనిపించింది. అప్పట్నించి ఎప్పుడెప్పుడు ఆ ఘడియలొస్తాయా అని అందరూ వేచి చూడసాగారు. మొత్తానికి ఆ రోజు రానే వచ్చింది. మాస్టరుగారు మణప్పాకంలోని ధ్యానమందిరంలోకి అడుగుపెట్టగానే, అందరి కళ్ళల్లో ఆనందంతో నీళ్ళు తిరిగాయి, హృదయం ప్రేమతో పులకించింది. అది ప్రేమ, కృతజ్ఞతలతో నిండిన ఒక మధుర క్షణం. ఆ తర్వాత జరిగిన సత్సంగం, బాబూజీగారి నుండి లభించిన సందేశం – మనమూ, మన సంస్థ, ఎటువంటి సంరక్షణలో ఉన్నామనేదాన్ని గుర్తుచేసింది. బాబూజీగారు తన సందేశంలో, 'హృదయంలో పూర్తి అంకితభావము, దీనికి తోడు ఏవిధంగానూ కష్టంకాని, క్రమబద్ధమైన సాధన – ఇవే హృదయాన్ని తన అత్యున్నత గమ్యానికి చేరుస్తాయి', అని చెప్పారు.

ఇరవై ఎనిమిదిన చేసిన పెళ్ళిళ్ళే కాక, కమలేష్ బ్రదర్ ఇరవైతొమ్మిదిన నాలుగు పెళ్ళిళ్ళు, ముప్పైన మూడు, ఒకటవతారీకున నాలుగు పెళ్ళిళ్ళూ చేసారు. సహజమార్గ పద్ధతిలో చేసే ఈ పెళ్ళిళ్ళు, సరళత్వానికి ప్రతీక. అంతేకాదు, భాషాసంస్కృతులనే సరిహద్దులకు అతీతంగా, వేర్వేరు కుటుంబాలను ఒకటిగా కలిపేందుకు ఇదొక **మార్గము**.

ఈ సంవత్సరం ఉత్సవంలో, ముప్పైమూడువేల మంది అభ్యాసులు, పిల్లలు పాల్గొన్నారు. అంకితభావంతో పనిచేసే బృందం ఆశ్రమ ఆవరణలో ఉండడంవల్ల, మూడురోజులూ ఇంత పెద్ద కుటుంబం ఆనందంగా ఉత్సవాన్ని జరుపుకోగలిగింది. మాస్టరుగారు మైళ్ళదూరంలో ఉన్నప్పటికీ, వీరందర్నీ తన హృదయంతో అనుసంధానించి నడిపించారు. లేకపోతే, పాతికవేలమంది చప్పున



రోజుకు మూడుసార్లు వండిపెట్టడం, అదీ ఏ మాత్రం వృధా కాకుండా చేయడం ఎలా సాధ్యం? మొత్తం ఆశ్రమ ఆవరణలో, ఇరవై మూడు సెక్యూరిటీ చెక్ పోస్టులు నెలకొల్పారు. అందులో మన అభ్యాసీ సోదరులు రోజుకు మూడు షిఫ్ట్ లు పనిచేసారు. వసతి ఏర్పాటు చేసే పనిలో ఉన్న సోదరీసోదరులు అందరికంటే ముందర, రెండు నెలల నుండీ శ్రమించి, ఉన్నంతలో వీలైనంత సౌకర్యాన్నందించారు. ఆవరణ మొత్తంలో, ముఖ్యంగా కిచన్ లో, కాంటీన్ లో అస్సలు ఈగలే లేకపోవటం గమనార్హం. శానిటేషన్, హైజీన్, హౌస్ కీపింగ్ బృందాలన్నీ కలిసికట్టుగా పనిచేసి, మనకు ఒక ఆరోగ్యమైన, సౌకర్యమైన విడిదినిచ్చారు. వారుమాత్రం, చెత్తను వేరుచేయటంలోను, ఆర్గానిక్ సెప్టిక్ టాంకులదగ్గరా, శానిటైజర్ల వద్ద శ్రమించారు. 2012 భండారాలో, 202 మంది గాస్ట్రోఎన్టరైటిస్ బారినపడ్డారు, కానీ ఈసారి ఈ వాలెంటీర్ల శ్రమ













ఫలితంగా, కేవలం 102 మందికి మాత్రమే నీటివిరేచనాలు వచ్చాయి, అది కూడా ప్రయాణంలో వచ్చినవే కాని అక్కడ వచ్చినవి కావు. నీరుకూడా ఆర్.ఒ (రివర్స్ ఆస్మాసిస్)పద్ధతితో పరిశుద్ధం చేయబడడం కూడా ఇందుకొక కారణం. తిరుప్పూరులోని వేడి వాతావరణం కారణంగా, ఆ మూడురోజుల్లో మొత్తం ఆరులక్షల లీటర్ల నీరు త్రాగటానికీ, ఇరపై నాలుగు లక్షల లీటర్లు ఇతర అవసరాలకూ ఉపయోగించబడ్డాయి. అభ్యాసుల సౌకర్యార్థం, వారికి ప్రయాణ సంబంధ సమాచారం అందించటానికి, పైపై టెక్నాలజితో కూడిన పన్నెండు కౌంటర్లతో, ట్రావెల్ డెస్కును అందుబాటులో ఉంచారు.





ఈ ఉత్సవంలో భాగంగా, ఎన్నో కొత్త ప్రచురణలను విడుదల చేసారు. కొన్ని స్పెషల్ పబ్లికేషన్స్, కొత్త పుస్తకాలు, వీడియోలేకాక వివిధ భాషల్లో కొన్ని పుస్తకాలను తిరిగి ముద్రించటం కూడా జరిగింది. ఎన్నో పుస్తకాలు, అందంగా ఫ్రేమ్ కట్టించిన మాస్టరుగారి చిత్రపటాలు స్టాళ్ళల్లో పెట్టారు. ఆసక్తి కలవారికి, ఎంపిక చేసుకోటానికి కావల్సినన్ని ఉన్నాయి.




పెద్దవారు సత్సంగాలలో, ఇతర కార్యక్రమాలతో పాల్గొన్నప్పుడు, పిల్లల్ని, వారి వయస్సుకనుగుణంగా రకరకాల కార్యకలాపాలతో నిమగ్నం చేసారు. పన్నెండు నుండి పదిహేడేళ్ళ వయస్సు పిల్లలకోసం, కార్యక్రమాలు నిర్వహించటం ఇదే మొదటిసారి. వారిని ఆవరణలోని వివిధ డిపార్టుమెంట్లకు తీసుకెళ్ళి, అక్కడ పనితీరును వివరించి, భండారాలలో పనులు ఎలా జరుగుతాయనే దానిపై అవగాహన కల్పించారు.

సో. కమలేష్ జోనల్–ఇన్–చార్జులను, కొంతమంది సెంటర్–ఇన్–చార్జులను, ఆర్కైవింగ్ టీమును ఉద్దేశించి మాట్లాడారు. చాలామంది వాలంటీర్లకు కూడా, రాబోయే నెలల్లో తాము చేయదల్చుకున్న కార్యక్రమాలను గురించి ఆయనతో పంచుకునేందుకు మంచి అవకాశం లభించింది.



పైనచెప్పిన వారేకాక, ఇక్కడ వసతిని సౌకర్యంగా చేయటానికి ఇంకా ఎందరో పగలనకా రాత్రనకా కష్టపడ్డారు. నిజం చెప్పాలంటే, ఉత్సవంలో జరిగిన దాన్నంతా పంచుకోవటానికి కేవలం మాటలు మాత్రమే సరిపోవు. సో. కమలేష్ తన ముగింపు ప్రసంగంలో, మాస్టరుగారి ఆకాంక్షను నెరవేర్చటానికి, నిశబ్దంగా తమవైపు ఎటువంటి దృష్టినీ ఆకర్షించకుండా, ఆ దైవానికోసం పనిచేస్తున్న వారందరికీ తమ కృతజ్ఞతలను తెలిపారు. ఆఖరిరోజున, మన ప్రియతమ మాస్టరుగారి జన్మదిన వేడుకలు, ఈ సంవత్సరం తిరుప్పూరులో జరుగుతాయని ప్రకటించగానే అందరిలోనూ ఆనందం రెట్టింపయ్యింది. మళ్ళీ మన ప్రియతముడు, తన ప్రేమతో మన హృదయాలను పావనం చేసే ఆ శుభసందర్భం దగ్గర్లోనే ఉంది.







## ఫిబ్రవరి 2013

మాస్టరుగారు బిజీగా ఉండటము వలన వారు బాగా అలసిపోయేవారు. ప్రతిరోజూ మూడు ప్రిఫెక్ట్ సిట్టింగులు ఇచ్చేవారు, అంతేకాక తరుచూ తన చుట్టూ ఉన్న అభ్యాసీలకు సిట్టింగ్ ఇచ్చేవారు. వారి ఒళ్ళు నొప్పులకు ఫ్రాన్స్ నుండి వచ్చిన అబ్యాసీ సో॥ పియర్ వద్ద చికిత్స చేయించుకొనేవారు; ఇది వారికి విశ్రాంతిని ఇచ్చేది. ఆరోగ్యము వరియు పని ఒత్తుడులు ఉన్ననూ, సమయాన్ని కేటాయించి వారు ISTPలో పాల్గొంటున్న 50 మందిని గాయత్రికి పిలిపించారు.

వారు LMOIS విద్యార్థులను ఆహ్వానించి, వారిని ఉద్దేశించి వాట్లాడుతూ బట్టీ పట్టడము కాకుండా జీర్ణించుకోవాలని చెప్పారు. విద్యార్థులు తమ హృదయముతో పరిశీలించి వారికి ఏది అత్యావశ్యకవెూ దానిని జీర్ణించుకొని, అవసరము లేనివాటిని తిరస్కరించాలి, ఉపాధ్యాయులు విద్యార్థులని ఈ దిశగా మార్గనిర్దేశము చెయ్యాలి.

ఒక అభ్యాసీ తను క్లీనింగ్ చేసుకొనేటప్పుడు శరీరము అఘాతానికి గుర్రైందని, తన అనుభవాన్ని పంచుకున్నాడు. అందుకు మాస్టర్ సవాధానముగా, "మనము దీని గురించి భయపడాల్సిన అవసరము లేదు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక రోజు మరణించడము అనివార్యము. కాబట్టి మనము దేని గురించైనా ఎందుకు బయపడాలి?" అన్నారు.

## మార్చి 2013

కాటేజీ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకోవడముతో మాస్టర్ మార్చి మొదటి నుండి గాయత్రిలో ఉండేవారు. సో॥ క్రిష్ణ కాటేజీ పనులను తరచుగా పర్యవేక్షించేవారు. చాలా మంది కాటేజీ చుట్టూ ఉన్న తోటలో పని చేసేవారు.

తరచుగా మధ్యాహ్నము పూట్ల మాస్టర్‌గారు TV ధారావహిక "ఉపనిషద్ జ్ఞానము" అనే కార్యక్రమాన్ని చూసేవారు. ఇవి విషయపరంగా బాగుండటమే కాకుండా చక్కగా చిత్రీకరించబడ్డాయి, మాస్టర్ ఈ కార్యక్రమములో పూర్తిగా లీనమయ్యేవారు. గురువారము మార్చి 14న మాస్టర్‌గారికి కాలి నొప్పి తీవ్రము కావడముతో వారిని హాస్పిటల్‌కి తీసుకువెళ్ళి స్కాన్ చేయించారు. వారికి నొప్పి నివారణ వందులు ఇచ్చి 2-3 రోజులు పాటు నడవకూడదని సూచించారు.

## ఆధునికీకరించిన కాటేజీ ప్రారంభోత్సవము

మార్చి 22 శుక్రవారము రోజున మాస్టర్ ఉ॥ 8:20కి ధ్యాన వందిరానికి చేరుకున్నారు. అభ్యాసీలు ఇంకా వస్తూ ఉండటముతో వారు ఒపికగా 15 నిమిషాల పాటు వేచి చూసి తరువాత 50 నిమిషాల పాటు సత్సంగ్ నిర్వహించారు. ఒక నిశ్చితార్థము తరువాత వారు మూడు పుస్తకాలని విడుదల చేశారు. తరువాతు వారు కాటేజీకి వెళ్ళి అందులోకి ప్రవేశించగానే "నేను కాటేజీ వదిలి వెళ్ళి ఆరు నెలలు అయ్యిందన్నారు". తరువాత వారు రిబ్బన్ కత్తిరించి, హాలు మధ్యలో జ్యోతిని వెలిగించారు. తరువాత తన పడక గదిలో అక్కడున్న అందరికీ ప్రసాదాన్ని పంచారు. ఒక సోదరి తన 30వ జన్మదినాన తాను ముసలిదాన్ని అయినట్లు అనిపించింది అన్నారు. "నా వయసు నీకంటే మూడు రెట్లు, నేను ఇంకా యువకుడిననిపిస్తుంది. మనకు వయసుతో పాటు విజ్ఞానము పెరుగుతుంది. నా శరీరము ముసలిదయ్యింది, నేను కాదు" అని వారన్నారు. USA నుండి వచ్చిన ఒక అభ్యాసీ "మాస్టర్ మీ నుండి భౌతికముగా దూరముగా ఉండటాన్ని నేను ఎలా సంభాళించుకోవాలి" అని అడిగారు. మాస్టర్ దానికి సమాధనముగా, "నీవు ఎప్పుడు ఒంటరిగా ఉన్నా మాస్టర్ నీ ఎదుటనే ఉన్నారని భావించమన్నారు". అందుకు అభ్యాసీ "నేను అలా ఆలోచించవచ్చు, కానీ అది నిజమేనా అని నాకు అనుమానము వస్తుంది" అన్నారు. అందుకు మాస్టర్ "పాశ్చాత్యులతో వచ్చే సమస్యే ఇది. అనుమానము బుద్ధి నుండి వస్తుంది. ఒక శాస్త్రవేత్త అణువు ఉంది అంటే దానిని మీరు విశ్వసిస్తారు. దానిని మీరు ఎందుకు అనుమానించరు? మీరు ఎప్పుడైనా అణువుని చూశారా? విజ్ఞాన శాస్త్రానికి, ఆధ్యాత్మికతకు మధ్య ఇది వ్యత్యాసము, సైన్స్ ఏది చెప్పినా మనము విశ్వసిస్తాము, ఆధ్యాత్మికత చెప్పినాదానిని అనుమానిస్తాము" అన్నారు.

## అష్టాంగ యోగా మరియు సహజమార్గము

మార్చి 27హోలీ పండుగ రోజున మాస్టర్‌గారు బాగా అలిసి ఉన్నప్పటికీ చాలా మంది అభ్యాసీలను ఉత్సాహంగా కలిశారు. ఆ రోజు భార్గవ్ పుట్టినరోజు కావడముతో మాస్టర్ కుటుంబ సభ్యులు ఉ॥ 8 గం॥కి వచ్చారు, మాస్టర్‌గారు ప్రసాదాన్ని పంచి తన కార్యాలయములో సత్సంగ్ నిర్వహించారు. మధ్యాహ్నము వారు



"ఉపనిషద్ జ్ఞానము" అనే ధారావాహికము రెండు భాగాలని చూశారు. తరువాత 8 స్థాయిలలో ఉన్న సాంప్రదాయ యోగా నుండి సహజవ మార్గము ఎలా రూపొందినది అన్న అంశముపై చర్చ జరిగింది. మాస్టర్ ఇలా చెప్పారు: "యమ, నియమ దశలను ఇంటి వద్ద తల్లితండ్రుల నుండి పాఠశాలలో గురువుల నుండి నేర్చుకోవాలి. ఆసన, ప్రాణాయామ దశలు – మనము ధ్యానము చేస్తున్నప్పుడు శ్వాస తనకు తానుగా క్రమబద్ధీకరించుకుంటుంది. మనము గాఢంగా ధ్యానము చేస్తున్నప్పుడు కొన్ని సార్లు 2-3 నిమిషాల పాటు శ్వాస తీసుకోము. కాబట్టి ఇది స్వతసిద్ధంగా వస్తుంది. తర్వాత త్యజించడము, సాధించడము అన్నీ వస్తాయి. ధ్యాన దశ – దీనిని మనము చేస్తున్నాము. సమాధి దశ – ఇది పాషాణ స్థితి లాంటి యోగ సమాధి కాదు. ఆదిలో ఉన్నటువంటి ఆంతరంగిక స్థితి. ఇదే సహజమార్గము మనకు నేర్పుతుంది. ధ్యానములో లోతుగా వెళ్ళినప్పుడు మనము దీనిని అనుభూతి చెందుతాము. ఉదాహరణకు ఈ రోజు ఉదయపు సత్సంగములో ధ్యానము ప్రారంభించండి అన్న ఆ క్షణములోనే నేను సమాధి స్థితికి వెళ్ళిపోయాను. మహాసమాధి అంటే ఏమిటో ఇప్పుడు నాకు అర్థము అవుతుంది, ఎందుకంటే ధ్యానములో మనము తిరిగిరాని స్థితికి వెళతాము. అక్కడి నుండి బయటికి రావడము చాలా చాలా కష్టమవుతుంది. కొన్ని సార్లు నేను సిట్టింగ్ ప్రారంభించాక ఒక గంట గడుస్తుంది, కానీ నాకు కొన్ని క్షణాలే అయినట్లు అనిపిస్తుంది. రెండు మూడు సందర్భాలలో దట్సాల్ అనాలా లేక ప్లీజ్ బిగిన్ అనాలా అనే అయోమయము ఎదురయ్యింది. అప్పుడు నా కళ్ళు తెరిచి అందరూ ధ్యానము చేస్తుండటాన్ని గమనించి దట్సాల్ అని చెప్పాను. కాటేజీలోకి వచ్చిన తొలి వారము వారు డైనింగ్ హాల్‌కి వెళ్ళి భోంచేసేవారు, తరువాత వారు తన గదిలోనే భోంచేసేవారు. వారు నడుస్తూ తిరిగినప్పుడు వారి కాళ్ళల్లో నొప్పి ఉండేది, వారి మోకాళ్ళలో ఆ నొప్పి విపరీతముగా ఉండేది.

## అభ్యాసీలతో మిశ్రమ అనుభవాలు

ఒక రోజు పుణె నుండి ఒక సోదరి మాస్టర్‌ని కలవడానికి పెటెర్నరి సర్జన్ అయిన తన కూతురితో కలిసి వచ్చారు. మాస్టర్ తను చేసిన వివిధ రకాల సర్జరీల గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.

జబల్‌పూర్ మరియు గుంజ్ బసోడా సెంటర్ల నుండి అభ్యాసీలు వచ్చారని తెలుపగా, అందుకు మాస్టర్ సంతోషముగా జబల్‌పూర్ నా సెంటర్, వారిని సా॥ 5 గం॥కి రమ్మని చెప్పారు. వారు రావడానికి వ ముందే మాస్టర్ సిద్దంగా ఉన్నారు, వాలంటీర్లు పరుగెత్తుకుంటూ వెళ్ళి వారికి కుర్చీ సిద్ధము చేశారు. మాస్టర్ సత్సంగ్ నిర్వహించారు, తరువాత అందరూ మాస్టర్‌ని కలవడానికి చొరబడ్డారు, ఇది చూసేవారికి నిర్నిబద్ధముగా కనిపించింది, ఇది చూసి మాస్టర్ వ్యాకులత చెందారు. అందరికీ ఫలహారాలు ఇచ్చారు, ఎవరూ మాస్టర్‌ని తాకవద్దని చెప్పినా చాలా మంది వారి పాదాలను తాకడానికి ప్రయత్నించారు. మాస్టర్ సమక్షములో మనము ఎలా ఉండాలో ఇలాంటి సంఘటనల ద్వారా మనము నేర్చుకోవలసిన ఆవశ్యకత ఉంది.

## మార్చి 31, 2013 ఆదివారము

ఆర్థిక సంవత్సరపు చివరి రోజు కావడముతో ఈ రోజు మాస్టర్ చాలా బిజీగా ఉన్నారు. వారు అకౌంటెంట్స్‌తో మూడు గంటలకి పైగా సమావేశమయ్యారు. మధ్యాహ్న భోజనము తరువాత మాస్టర్ వెంటనే గాయత్రికి వెళ్ళారు. కాటేజీలో కొన్ని మరమ్మత్తు పనులు ఉండటము వలన వారు కొద్ది రోజుల పాటు అక్కడే ఉన్నారు. వారి మనుమరాలు మాధురి చెన్నైలో ఉండటము వలన మాస్టర్ కొద్ది రోజుల పాటు అక్కడే ఉండి తనతో సమయాన్ని గడపాలనుకున్నారు. తనకి ఎంత పని ఒత్తిడి ఉన్నప్పటికీ సమతుల్య జీవితాన్ని గడపడవము, కుటుంబము పట్ల తన శ్రద్ధ; మనకందరికీ ఒక ఉదాహరణగా ఉంటుంది.

## ఏప్రిల్ 2013

వారు గాయత్రిలో ఉండగా, రాజకీయ నాయకులు తమ స్వార్థానికి పదవిని ఎలా దుర్వినియోగము చేస్తున్నారన్న విషయముపై చర్చ జరిగింది. కొన్ని సంఘటనల్ని విన్న మాస్టర్‌గారు చీదరించుకున్నారు. ఉన్నత పదవులలో ఉన్నవారు లంచము తీసుకోవడము, పదవిని దుర్వినియోగము చేయడము పట్ల వారు కలత చెందారు, ఇవి వ మరింత ప్రబలమవుతున్నాయని వారు చెప్పారు.

ఒక రోజు చెరోకి నుండి ఒక సోదరి(అమెరికన్ ఇండియన్) గాయత్రికి వచ్చారు. తను ఈ మధ్యనే ప్రారంభ సిట్టింగ్‌లు తీసుకొని మాస్టర్‌ని కలవడానికి వచ్చారు. "నీవు మొట్టమొదటి అమెరికన్ ఇండియన్‌వి, దగ్గరికి రా, నేను నిన్ను చూడాలి" అని మాస్టర్ అన్నారు. మాస్టర్ తన కళ్ళలోకి దీక్షగా చూశారు. తన పేరు గాయత్రి అని చెప్పగా, మాస్టర్ గారు "తన కుమారుడు క్రిష్ణ 5 సం॥ల వయసు ఉన్నప్పుడు, మేము సహజమార్గములోకి రావడానికి

ముందు గాయత్రి మంత్రము జపించేవారము, అందుకే ఇంటికి గాయత్రి అని పేరు పెట్టాము". మాస్టర్ తన నిజమైన భారతీయ పేరు ఎమిటని అడగగా, అందుకు ఆమె నేను చిన్న వయసులో ఉన్నప్పుడు నన్ను 'లిటిల్ డీర్' అని పిలిచేవారు అంది. మాస్టర్ తనను అందరికీ పరిచయము చేసి, తను స్వంత ఇంటిలో సౌకర్యముగా ఉన్నట్లు చేశారు.

ఒక వృద్ధ జంట మాస్టర్‌ని కలిసి, తమ కుమారుడు USA నుండి రావడానికి నిరాకరించినందువలన తామే అక్కడికి వెళుతున్నామని చెప్పారు. మాస్టర్ అందుకు దిగులు చెంది, తాను ఇలాంటి వాటిని అంగీకరించనని చెప్పారు. ఇది నేను మీకు ఇచ్చే సూచన, ఏమి చెయ్యాలో మీరే నిర్ణయించుకోవాలని వారు చెప్పారు. మాస్టర్ ఇలా ప్రత్యక్ష సూచనలు ఇవ్వడము చాలా అరుదు.

ఈ వారము మాస్టర్ ఎక్కువ సమయాన్ని తన మనువరాలు వ ాధురితో గడిపారు. వారు తనని ఒక మాల్‌కి తీసుకెళ్ళి తనకు కానుకలు ఇచ్చారు. వారు కానుకలు కొన్న తీరు చూడముచ్చటగా ఉంది. వారు కుటుంబములో అందరికీ కానుకలు తెచ్చారు. వారు రశీదులను జాగ్రత్త పరిచి అందరికీ ప్రేమతో, తన దీవెనలతో కానుకలు అందజేశారు. వారు చేసే ప్రతి పనిలో సంపూర్ణ శ్రద్ధ, సున్నితత్వము మరియు ప్రేమ కలగలిసి ఉంటాయి.

ఏప్రిల్ 12 శుక్రవారము మాధురి లండన్ వెళ్ళిన తరువాత మాస్టర్ మణప్పాకంలో కాటేజీకి వచ్చారు. వారికి నిరంతరముగా తన కుడి కాలిలో, చేతిలో నొప్పి ఉంది. బుధవారము ఏప్రిల్ 17న వారికి వ ుణప్పాకంలోని MIOT ఆసుపత్రిలో MRI స్కాన్ చెయ్యగా వారికి కొద్దికాలము పాటు రెడియేషన్‌తో కూడిన చికిత్స అవసరమని తెలిసింది. అన్నిచోట్లా బాధాకరమైన వాతావరణము నెలకొంది, కానీ మాస్టర్ అందరినీ ఆశ్చర్యపరుస్తూ ఎప్రిల్ 20 ఆదివారము సత్సంగ్ నిర్వహించి సో॥ చక్రపాణి గారి ఉపన్యాసాన్ని అద్యంతము విన్నారు. తన అనారోగ్యము తన ఆధ్యాత్మిక, పరిపాలనా పనులకు ఆటంకము కలిగించలేదు. వారికి బాధ, అసౌకర్యము ఉన్ననూ వారు ప్రతి విషయాన్ని చిరునవ్వుతో ఎదుర్కొంటారు, వారు ఎల్లప్పుడూ తేజస్సుతో కనిపిస్తారు. CT స్కాన్ తనుకున్న సమస్యని నిర్ధారించింది. మాస్టర్‌గారు తన శక్తిని, పూర్తి ఆరోగ్యాన్ని త్వరలోనే తిరిగి పొందాలని, వారికున్న బాధలు తొలిగిపోవాలని మనమందరవ ూ కలిసి ప్రార్థన చేద్దాము.

## ఉత్తర కర్ణాటక, ముదునూర్‌లో కొత్త కేంద్రము

ఉత్తర కర్ణాటకలోని ముదునూర్‌లో కొత్త కేంద్రము ప్రారంభమైనది, ఇది నీటి వనరులు సమృద్ధిగా ఉండి చారిత్రక ప్రాముఖ్యత ఉన్న ప్రాంతము. ఒక అభ్యాసి ఇంటిలో దాదాపు 15 మంది అభ్యాసీలు ఆదివారము సత్సంగ్‌కి హాజరవుతారు. దగ్గరి ప్రాంతములో ఉన్న ప్రిశిక్షకులు తరుచుగా వచ్చి అభ్యాసీలకు వ్యక్తిగత సిట్టింగ్‌లు ఇస్తుంటారు.

ముదునూర్‌లోని ఒక పాఠశాల ప్రాంగణములో మార్చి 31న ATP కార్యక్రమాన్ని నిర్వహించారు. దగ్గరి ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 60మంది అభ్యాసీలు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. ఉదయపు, సాయంత్రపు సత్సంగ్‌లతో పాటు సాధన యొక్క మౌలికాంశాలను విశదీకరించారు. దీని తరువాత ప్రశ్నోత్తర కార్యక్రమము నిర్వహించారు.

సాయంత్రపు సత్సంగ్ తరువాత 15 మంది ఔత్సాహికులు ఒపెన్‌హౌస్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భముగా సో॥ గజేంద్ర సింగ్, సోదరి మీరా కులకర్ణి మరియు సో॥ రాజు కుశంపుర్కార్ ఉపన్యసించారు. కొందరు ఔత్సాహికులు ప్రారంభ సిట్టింగులు కావాలని కోరారు, మొత్తము మీద అందరి నుండి మంచి స్పందన వచ్చింది.

## ధ్యానమందిర ప్రారంభోత్సవము, అహ్మద్ నగర్

మార్చి 31, 2013న ZIC సో॥ అరుణ్ కుమార్ చౌహాన్ ధ్యాన వ ుందిరాన్ని ప్రారంభించారు. పరిసర జిల్లాల నుండి అభ్యాసీలు వచ్చి ఈ కార్యక్రమములో పాల్గొని వాతావరణాన్ని అహ్లాదపరిచారు. సో॥ ఖాందేశి ఈ ధ్యానమందిరాన్ని విరాళముగా ఇచ్చారు, ఇందులో వంద మంది అభ్యాసీలు కూర్చోవచ్చు. ఈ ధ్యానమందిరము సెంటర్లో క్రమముగా జరిగే కార్యక్రమాలని ఇంకా బాగా జరుపుకోవడానికి ఉపకరిస్తుంది.

ఈ రోజు కార్యక్రమాలు ఉదయము సత్సంగ్ తరువాత భజనలతో ప్రారంభమై, త్వరితగతిన పురోగతికి సాధనలో భక్తి యొక్క ప్రావ ుఖ్యాన్ని వివరించే 'భక్తి' అనే నాటకాన్ని ప్రదర్శించారు. దీని తరువాత ఒక ఒపెన్‌హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించి అందులో, జీవితములో వ ురియు సహజమార్గములో సమతుల్యత యొక్క ప్రాముఖ్యాన్ని పునరుద్ఘటించారు. కొత్త గ్రంథాలయాన్ని సోదరి గీతాంజలి కాలే ప్రారంభించారు. మధ్యాహ్న భోజనము తరువాత దాతృత్వ విలువని తెలిపే ఒక్ చిన్న నాటకాన్ని వేశారు. ఈ కార్యక్రమము సాయంత్రపు సత్సంగ్‌తో ముగిసింది.





## అఖిల భారత వ్యాసరచన పోటీలు



ఇది UNIC, SRCM సంయుక్తముగా ప్రతి సంవత్సరము దేశ వ్యాప్తవముగా నిర్వహించే కార్యక్రమము. ఈ సంవత్సరము

1,70,148 మంది విద్యార్థులు 9,798 విద్యా సంస్థలు పాల్గొన్నాయి. జాతీయ స్థాయి బహుమతి ప్రధానోత్సవము ఫిబ్రవరి 24న గుర్గావ్ లోని జోనల్ ఆశ్రమములో జరిగింది. ఇండియా, భుటాన్ UNIC డైరెక్టర్ కిరణ్ మెహ్రా – కెర్పెల్‌మాన్ గౌరవాధ్యక్షత వహించారు. జాతీయ స్థాయి విజేతలు వివియన్ ఆండ్రూస్ మరియు సత్యార్థ్ శర్మ తమ అభిప్రాయలని, ఈ వ్యాసరచన తమలో తెచ్చిన దృక్పథాన్ని వ్యక్తపరిచి అందరినీ అబ్బురపరిచారు.




జోనల్ మరియు పాఠశాల స్థాయి బహుమతి ప్రధానోత్సవాలు దేశవ్యాప్తముగా ఎంతో ఉత్సాహముగా జరిపారు. ఈ కార్యక్రమము సవరాజానికి సహజమార్గాన్ని పరిచయము చెయ్యడానికి కూడా ఉపయోగపడుతుంది.



ఒరిస్సాలోని భువనేశ్వర్‌లో విజేతల తల్లితండ్రులు ఈ కార్యక్రమ ప్రత్యేకతని, సెంటర్లో వారికి అందిన ఆతిథ్యాన్ని మెచ్చుకున్నారు. మహారాష్ట్రలోని చంద్రపూర్‌లో రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖా మంత్రి శ్రీ శాంతారాంజీ పోటుద్కే గౌరవ అధ్యక్షత వహించారు, సో॥ రాజేంద్రన్ ZIC, జీవితములో ఆధ్యాత్మిక సాధన పాత్ర అనే అంశముపై మాట్లాడారు. జార్ఖండ్‌లోని రాంచిలో పేరెన్నికగన్న ఆర్థోపెడిక్ సర్జన్ డా॥ అనిల్ Kr పాండే గౌరవాధ్యక్షత వహించారు. సెంటర్ ఇంచార్జ్ అందరికీ సహజమార్గాన్ని పరిచయము చేశారు. బిట్స్ పిలాని అంతర్జాతీయ కార్యక్రమాల డీన్ శ్రీమతి సుమన్ కపూర్, హైదరాబాద్‌లోని తుముకూర్ జోనల్ ఆశ్రమములో జాతీయ, జోనల్ స్థాయి విజేతలకు పతకాలని, సర్టిఫికెట్లని ప్రధానము చేశారు. ఆంధ్రాలోని ఖమ్మం ఆశ్రమములో DEO శ్రీ C.H. వెంకట రెడ్డి గౌరవాధ్యక్షత వహించారు, విలువల ఆధారిత విద్యపై చర్చలు జరిగాయి. ఆంధ్రాలోని విజయవాడ ఆశ్రమములో సెంటర్ ఇంచార్జ్ జీవితములో ఆధ్యాత్మిక ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు. తమిళనాడులోని దేవకొట్టైలో జోనల్ స్థాయి విజేత M. పవిత్రను గౌరవించడానికి ఒక పాఠశాలలో చిన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. గుజరాత్‌లోని మేషనలో పాఠశాల మరియు కళాశాల విజేతలకు విడివిడిగా కార్యక్రమాలని నిర్వహించారు. అందరికీ సహజమార్గాన్ని పరిచయము చేశారు.




రాజస్థాన్‌లో జోనల్ స్థాయి కార్యక్రమము అళ్వార్ ఆశ్రమము మరియు రాజ్‌ఘర్‌లో జరిపారు. ఆళ్వార్‌లో కార్యక్రమానికి సెంట్రల్ అకాడమీ ఉన్నత విద్యా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి అంజనా సహోయి గౌరవాధ్యక్షత వహించారు, జిల్లా విద్యా-శిక్షణ శాఖ ప్రిన్సిపల్ శ్రీ విష్ణు స్వామి ప్రత్యేక అతిథి. కేరళలోని పయ్యనూర్‌లో ఈ కార్యక్రమానికి శ్రీ శంకరాచార్య సంస్కృత యునివర్సిటి అసోసియేట్ ప్రొఫెసర్ డా॥ A.K. సుధర్మ అధ్యక్షత వహించి విజేతలకు బహుమతులు ప్రధానము చేశారు.



## సాధనకు పునాది – శిక్షణా కార్యక్రమాలు

గ్రౌండింగ్ ఇన్ ప్రాక్టీస్ (GITP) శిక్షణా కార్యక్రమాన్ని భారత దేశవ ములో వివిధ సెంటర్లలో జరిపారు. ఇది శిక్షణ తీసుకున్న ఫెసిలిటేటర్స్‌తో ఇవ్వబడుతుంది. ఇందులో నాలుగు భాగాలున్నాయి – దినచర్య వ్రాయటము, ధ్యానము, క్షాళన, ప్రార్థన. ప్రతి భాగము పూర్తి ఒక రోజు నిడివిగలవి. ఈ కార్యక్రమము చిన్న గ్రూపులతో, చర్చలతో, అంతఃపరిశీలనతో మాస్టర్ కొటేషన్స్‌తో, విస్పర్స్ సందేశాలను కూడి ఉండి సాధన నాణ్యతని పెంచడముపై కేంద్రీకృతమై ఉంటాయి.

ఉత్తరప్రదేశ్‌లో లక్నో, కాన్పూర్, మణిపూర్ సెంటర్లలో ఈ కార్యక్రమన్ని నిర్వహించారు. అహ్మదాబాద్ నుండి వచ్చిన ఫెసిలిటేటర్స్ బృందము ఫతేపూర్, ప్రతాప్‌ఘర్ సెంటర్లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బరోడా సెంటర్ నుండి వచ్చిన ఫెసిలిటేటర్స్ బృందవ ము ఒరిస్సాలోని భువనేశ్వర్ సెంటర్‌లో 20మంది అభ్యాసీలకు మూడు రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

హైదరాబాద్‌లోని జోనల్ ఆశ్రమములో మూడు రోజుల నిడివి ఉన్న రెండు సెషన్స్‌ని గోదావరిఖని, శ్రీరాంపూర్, వరంగల్, భోంగిర్, బెల్లంపల్లి, ఘాన్పూర్, అశ్వపూర్, హైదరాబాద్ సెంటర్ల అభ్యాసీలకు నిర్వహించారు. దోమలగూడ ఆశ్రమములో ప్రతి ఆదివారము ఒక రోజు కార్యక్రమముగా జరిపారు. విజయవాడ సెంటర్లో నాలుగు రోజులు నిడివి ఉన్న నాలుగు సెషన్స్‌గా దగ్గరి సెంటర్ల నుండి వచ్చిన 100 మంది అభ్యాసీలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

కోల్‌కొత్తా నుండి వచ్చిన ఫెసిలిటేటర్స్ బృందము సిలిగురి, బందేల్‌లో రెండు రోజుల కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఏప్రిల్ –జూన్ మాసాల్లో ఇలాంటి కార్యక్రమాల్ని రాణిగంజ్ మరియు గ్యాంగ్టక్ సెంటర్లలో ఏర్పాటు చేస్తారు.

గుజరాత్, అహ్మదాబాద్ అదాలజ్ యోగాశ్రమములో, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర మరియు మధ్యప్రదేశ్ ల నుండి ఎనిమిది జోన్లకు ఈ శిక్షణనిచ్చారు. గుజరాత్‌లోని వడోదరా మరియు వల్సాద్ ఆశ్రమాలలో రెండు రోజుల నిడివి ఉన్న చాలా సెషన్స్‌ని నిర్వహించారు.

తమిళనాడులో వివిధ ప్రాంతాల 11మంది ఫెసిలిటేటర్స్ జట్టుగా, రెండు వరుస ఆదివారాలలో ఉడుమలైపేట్ ఆశ్రమములో డెబ్బై వ ంది అభ్యాసీలకు దినచర్య గురించి శిక్షణనిచ్చారు. మధ్యప్రదేశ్‌లో జనవరి – మార్చి మధ్యలో పది 10 GITP కార్యక్రమాలు జరిగాయి. ఇవి ఉజ్జన్, పైదిశా మరియు ఇండోర్ లాంటి సెంటర్లలో జరిగాయి. ఈ శిక్షణా కార్యక్రమాలు సూచనలకి అనుగుణముగా నిర్వహించారు, వీటికి అభ్యాసీలు బాగా స్పందించి ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని జరగాలని ఉత్తేజపరిచారు.













## పాలీలో వర్క్‌షాప్, రాజస్థాన్

మార్చి 23, 24న పాలీ జిల్లాలో నిర్వహించిన రెండు రోజుల కార్యక్రమానికి ఏడు పట్టణాల నుండి 115 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్ సాధన మరియు దానికి చెందిన ప్రశ్నలకు సంభంధించినది. ఉదయపు సత్సంగ్ తరువాత మాస్టర్ వీడియో ప్రదర్శించారు. లక్ష్యానికి చెందిన ప్రెజెంటేషన్స్ మరియు ఆటలు నిర్వహించారు. సాధనలో ఎదురయ్యే సమస్యలకు చెందిన గ్రూప్ యాక్టివిటీస్‌లో అభ్యాసీలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. తొలిరోజు కార్యక్రమము సాయంత్రపు సత్సంగ్‌తో ముగిసింది.

వర్క్‌షాప్ రెండవరోజు మాస్టర్ వీడియోలతో, ఉపన్యాసలతో మరియు దశాదేశాలపై చర్చలతో ప్రారంభమైనది. వర్క్‌షాప్‌లో భజనలు, ఫ్లూట్ కార్యక్రమాలు కూడా ఉన్నాయి. మన దైనందిన జీవితములో మాస్టర్‌పై ఆధారపడటముపై అడిగిన ప్రశ్నలకి ప్రశిక్షకులు సమాధానాలిచ్చారు. కార్యక్రమము సాయంత్రపు సత్సంగ్‌తో ముగిసింది.

## పమ్మారు, ఆంధ్రప్రదేశ్‌లో పూర్ణదిన కార్యక్రమాలు

విజయవాడకు 30 కి.మి.ల దూరములో క్రిష్ణా జిల్లా తూర్పున పమ్మారు గ్రామము ఉంది. ఈ సెంటర్ 2009లో ఇద్దరు అభ్యాసీలతో ప్రారంభమై త్వరగా వృద్ధి చెంది ఇప్పుడు 120 మంది అభ్యాసీలు ఉన్నారు.

ఈ సెంటర్ అభ్యాసీలు విజయవాడ సెంటర్ వారి సహాయముతో మార్చి 31న పూర్ణదిన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 180 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. విజయవాడ CIC K.Vసుబ్బారావ్ శ్రద్ధతో కూడిన సాధన మరియు శుక్రవారము మాస్టర్ సిట్టింగ్‌ల గురించి ప్రారంభ ఉపన్యాసాన్ని ఇచ్చారు. ఇది ప్రశిక్షకులు లేని సెంటర్లలో అభ్యాసీలకు ఎలా ఉపయోగపడుతుందో వారు వివరించారు. ఏప్రిల్‌లో జరగనున్న భండారా గురించిఅ చాలా విషయాలు చర్చించారు.



## చత్తీస్‌ఘడ్, రాయ్‌పూర్ – సోదరీమణుల కార్యక్రమము

రాయ్‌పూర్‌లో ప్రతి నెలా చివరి ఆదివారపు కార్యక్రమాన్ని సోదరీమణులు నిర్వహిస్తారు. 'మానవ వికాసములో గురువర్యుల పాత్ర' పుస్తకము ఆధారముగా విధేయత అనే అంశముపై మార్చి 31న గ్రూప్ డిస్కషన్స్ జరిపారు. ఈ కార్యక్రమము విధేయత మరియు మాస్టర్‌కి పట్ల విధేయత ఎలా పెంపొందించుకోవాలి అనే వాటిపై మనము అంతర్ముఖులమవ్వడానికి ఉద్దేశించినది. అభ్యాసీలను ప్రశ్నల వారీగా చర్చించడానికి గ్రూపులుగా విభజించారు. ఆధ్యాత్మిక పురోగతికి విధేయత అవసరమని, విధేయతను పెంపొందించుకోవడానికి దశాదేశాలను అనుసరించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమము అభ్యాసీల స్ఫూర్తిని చైతన్య పరిచింది.

## రాజస్థాన్ భిల్వారాలో పూర్ణదిన కార్యక్రమాలు

మార్చి 3న భిల్వారాలో పూర్ణదిన కార్యక్రమము 132మంది అభ్యాసీలతో సత్సంగ్‌తో ప్రారంభమైనది. షాజహాన్‌పూర్‌లో హిందీ శిక్షణా కార్యక్రమములో పాల్గొన్న ఒక సోదరి తన అనుభవాలని పంచుకున్నారు.

ఈ కార్యక్రమ **అంశము** 'భండారా'. యువకులు జీవితము ఎంపికల గొలుసుకట్టు అని సరైన ఎంపిక ప్రధానమని ఒక చిన్న నాటకము ప్రదర్శించారు. ఒక ఇంటరాక్టివ్ సెషన్‌లో ఒక అభ్యాసీ భండారా గురించి తన దృక్పథాన్ని పంచుకున్నారు. బండారాలు ప్రత్యేకమైన దివ్య కృపతో మరియు ప్రేమ, సోదరభావాన్ని పెంపొందించుకోవడానికి అవకాశాన్ని కలిగి ఉంటాయని గమనించారు. బండారాకి చెందిన విస్పర్స్ సందేశాలని చదివిన తరువాత వీడియో ప్రదర్శించారు. సత్సంగ్‌తో ఈ కార్యక్రమము ముగిసింది.






## యువతకు కార్యక్రమం, నాసిక్, మహారాష్ట్ర

'నాయకత్వం' అనే అంశంపై మార్చి ఇరపై నాలుగవ తారీకున, నాసిక్ ఆర్టిలరీ సెంటర్ కు చెందిన ఆర్మీ ఆఫీసర్ లెఫ్టినెన్ట్ కల్నల్ సుధీర్ పరషర్, సుమారు ఇరపైఅయిదు మందికి ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో పాల్గొన్నవారు, నాయకుడి గురించి, అతడికి ఉండవల్సిన నిజపైన లక్షణాల గురించి తమ అభిప్రాయాలను పంచుకున్నారు. తాను ఆచరిస్తూ ఇతరులకు నిదర్శనంగా నిలిచేవాడే నిజమైన, సమర్ధవంతమైన నాయకుడన్న అభిప్రాయాన్ని వెళ్ళబుచ్చారు. ఆ తర్వాత, మిలిటరీ నాయకత్వం నుండీ మనం నేర్చుకోగలిగిన అంశాలపై ఒక ప్రదర్శనను ఇచ్చారు.

శాంతి సామరస్యాలతో సహజీవనాన్ని సాగిస్తూ, సహజమార్గ యువత ప్రపంచానికి దివిటీలుగా నిలవాలన్న మాస్టరుగారి కోరికను మననం చేసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా చూపించిన ప్రేరణాత్మక ఉదాహరణలు, రోజువారి జీవితంలోని సంఘటనలు, పాల్గొన్నవారిపై చెరగని ముద్ర వేశాయి. నాయకుడనేవాడు మార్గనిర్దేశనం చేసి, వనతోపాటు నడవడమే కాదు, తానే మార్గమౌతాడన్న మాస్టరుగారి వాటలను యువత గుర్తుచేసుకుంది. వారు ఆశించిన విధంగా తమను తాము తయారుచేసుకోవాలని తీర్మానించుకున్నారు.

## యువత కార్యక్రమం, పశ్చిమబెంగాల్

పదిహేనుమంది యువ అభ్యాసులకు కోల్‌కత్తా కేంద్రం ఒక యువత కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమం యొక్క ఉద్దేశాలను వివరించిన తర్వాత, అందరూ తమను తాము పరిచయం చేసుకున్నారు. ఆ తర్వాత, 'జీవితపు అవసరాలు-కోరికలు' అనే మాస్టరుగారి సందేశం యొక్క ప్రతిని అందరికీ ఇచ్చి, దానిపై తమ అవగాహనను పంచుకునేలా ప్రోత్సహించారు.

కార్యక్రమంలో భాగంగా, అవసరాలు-కోరికల మధ్య వ్యత్యాసం, మనిషికి ఉండే వివిధ రకాల అవసరాలు - శారీరిక, మానసిక, భావప్రేరితమైన అవసరాలు, అవసరాల నుండి కోరికలకు మనం ఎలా మరలిపోతుంటాము, దేవుడితో అనుసంధానమవడం అనే ఆవశ్యకతను సహజమార్గం ఏవిధంగా పూర్తిచేస్తుంది మొదలగు అంశాలపై చర్చ కొనసాగింది.

## హోమ్ గేదరింగ్ - గౌహాతి, అస్సాం

గౌహాతి కేంద్రానికి చెందిన ముప్పైయేడు మంది యువ అభ్యాసులు, ఒక అభ్యాసి ఇంట్లో సమావేశమయ్యారు. సత్సంగ్ అనంతరం, గౌహాతి ఆశ్రవంలోని పనుల గురించి, 2012 వ్యాసరచన పోటి గురించి ప్రస్తావించారు. జరగబోయే వ్యాసరచన పోటీల్లో పాల్గొనేలా విద్యాసంస్థల్ని ఎలా ప్రోత్సహించాలనే విషయమై చర్చించారు. అంతేకాక, ఆశ్రమాన్ని ఇంకా సమర్ధవంతంగా ఉపయోగించుకోటానికి అక్కడ ప్రతినెలా ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, ఇంకా కొత్త అభ్యాసులు తమ సందేహాలను నివృత్తి చేసుకునే కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించుకున్నారు.

స్వీయప్రగతి కోసం, భండారాలలో ఆశ్రమపనుల్లో పాల్గొనవలసిన ఆవశ్యకతను గురించిన ప్రస్థావన వచ్చింది. మాస్టరుగారి పనుల్లో పాల్గొనడం వల్ల సహనాన్ని, సోదరభావాన్ని, విధేయతను పెంపొందించుకుంటాము. అదీగాక మనకు తెలియకుండానే ఇవన్నీ నిరంతరస్మరణలో జరగడంవల్ల, అది మన ఆధ్యాత్మిక యాత్రలో ఎంతో ఉపకరిస్తుంది. ఈ సమావేశం, పాల్గొన్న వారందరిలో సోదరభావాన్ని పటిష్టం చేసింది.



## యువత కార్యక్రమం భిల్వార, రాజస్థాన్



పదహారు మంది యువ అభ్యాసులు, మార్చి ఇరపైనాలుగవ తారీకున 'గమ్యం' అనే అంశంపై ఏర్పాటు చేసిన యువత కార్యక్రమానికి హాజరయ్యారు. మానవజీవితపు లక్ష్యము, ఆధ్యాత్మిక సాధనలో గురువు యొక్క ప్రాముఖ్యత, ధ్యానం, నిర్మలీకరణ, రాత్రి ప్రార్థన, నిరంతర స్మరణ వంటి అంశాలపై ప్రశ్నోత్తర సమావేశం జరిగింది. 'సహజమార్గ ముఖ్యాంశాలు' అనే పుస్తకంలోనుండి కొన్ని అంశాలని చదివారు. నిర్దేశించిన పద్ధతికీ, మన అవగాహనకు మధ్యనున్న వ్యత్యాసాన్ని తగ్గించడమే, ఈ సమావేశం యొక్క ఉద్దేశం.

మార్చి ఆఖరి ఆదివారం సత్సంగ్ అనంతరం, యువత కార్యక్రమాన్ని నిర్వహించారు. మిషన్ లో యువత యొక్క భూమికను పెంచటానికి ఏ విధంగా కృషి చేయాలనే దానిపై, పదమూడు మంది అభ్యాసులు చర్చించుకున్నారు. సత్సంగ్ తర్వాత కూడా కొంత సమయం ఆశ్రవంలో గడపాలని నిర్ణయించుకున్నారు. అంతేకాక, ఆశ్రమానికి తరచుగా రాని అభ్యాసుల ఇళ్ళకు వెళ్ళాలనే ఆలోచనలో ఉన్నారు. ఈ ప్రయత్నంలో, ఆ అభ్యాసులను సహజమార్గానికి పరిచయం చేసినవారి సహాయాన్ని తీసుకుని, వారి ఇబ్బందుల్ని తెలుసుకుని, వీలైన విధంగా వారికి సహాయంచేసి, మెరుగైన ఉత్సాహంతో వారు తిరిగి సాధనను కొనసాగించేలా చేసే ప్రయత్నం చేస్తున్నారు.

## కొత్త ప్రచురణలు




హార్ట్ స్పీక్ 2010

తెలుగు
తమిళ్
మరాఠి
మళయాళము
కన్నడ
గుజరాతీ


## కొత్త నియామకాలు

సోదరి జనని సుబ్రమణియన్
మేనేజర్ – హెచ్ ఆర్ డి, మిషన్ హెడ్ క్వార్టర్స్.

సోదరుడు ఇందుశేఖరన్ వి పిళ్ళై
సెంటర్ ఇన్ చార్జ్, తిరువనంతపురం



విస్పర్స్ ఫ్రమ్ ది బ్రైటర్ వరల్డ్ - 5వ సంపుటి



మై మాస్టర్

తమిళ్, హిందీ



Role of the Master in Human Evolution
Marathi, Kannada, Malayalam





HeartSpeak 2012
English





HeartSpeak 2008
Kannada





Down Memory Lane
Vol1 Telugu





Complete Works of Ram Chandra
(Lalaji Maharaj) Vol 2
English





The Spider's Web - Vol 2
English





English




Role of the Master in Human Evolution
MP3 - English





Call of the Divine
DVD - English





Life of Babuji
DVD - Hindi





Journey into the Heart
DVD - English





HeartSpeak 2011
DVD - English





The Heart of Love
DVD - English





Satkhol - Heaven on Earth
DVD - English





Moments with the Beloved
DVD - English




Message of the Heart
DVD - English




Love and Death
MP3 - English




My Master
MP3 - English, Hindi, Tamil




HeartSpeak 2007
MP3 - English

## అమలాపురం ఆశ్రమం, ఆంధ్రప్రదేశ్

## కాంతి కేంద్రం



అమలాపురం, ఆంధ్రప్రదేశ్ లో గోదావరి జిల్లాలోని ఒక మోస్తరు విస్తీర్ణం ఉన్న పట్టణం. అది రాజవ ఎండ్రి నుండి అరవై కిలోమీటర్ల దూరంలో ఉంది.

భారతదేశంలోని పాత ఆశ్రమాలలో ఇదీ ఒకటి. అలాగే ఆంధ్రప్రదేశ్ లో, ఇది మూడవ ఆశ్రమం. నలభై యేళ్ళకు పైగా ఇది ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచింది. 1971లో సంస్థలో చేరిన పి.బి. రాముడు అనే అభ్యాసి ద్వారా ఈ కేంద్రం ఏర్పడింది. తర్వాత ఆయన తన స్నేహితుడు డా. అప్పారి రామకృష్ణను సంస్థకు పరిచయం చేసారు. రామకృష్ణగారే ఈ కేంద్రంలోని మొట్టమొదటి ప్రశిక్షకులు, వారి ఇంట్లోనే వారం వారం సత్సంగం జరిగేది. పదిహేను ఇరవై మంది దాకా అభ్యాసులు అందులో పాల్గొనేవారు. ఆ తర్వాత అమలాపురం పురపాలక సంఘం పరిధిలో, నాలుగొందలఎనభైనాలుగు చదరపు గడియల విస్తీర్ణం ఉన్న స్థలాన్ని ఆశ్రమాని కోసం ప్రతిపాదించారు. బాబూజిగారి అనుమతి లభించిన తర్వాత, అభ్యాసులు ఇచ్చిన విరాళాలతో స్థలాన్ని కొనటం జరిగింది. ఈ స్థలం గవర్నమెంట్ బస్ కాంప్లెక్స్ కి ఒక కిలోమీటర్ దూరంలో ఉంది.

1982 మార్చి పదిన, ఆ సెంటర్–ఇన్–చార్జ్ స్వర్గీయ శ్రీ వి.పి.డి. నాగేశ్వర్ గారు శంకుస్థాపన చేసారు. ఒకటిన్నర సంవత్సరంలో నిర్మాణం పూర్తయింది. "ప్రారంభోత్సవం అయింది, ఇక దాన్ని ఉపయోగించుకోవచ్చు" అని బాబూజిగారి దగ్గర నుండీ వార్త అందిన తర్వాత అభ్యాసులు ఆశ్రమాన్ని ధ్యానానికి ఉపయోగించటం మొదలుపెట్టారు. తర్వాత సో.కస్తూరిగారు ఆ కేంద్రానికి వచ్చినపుడు, దాన్ని మళ్ళీ పద్ధతి ప్రకారంగా ప్రారంభించారు.

ధ్యానమందిర విస్తీర్ణం 22*32 అడుగులు, దీనిలో తొమ్మిదడుగుల కారిడార్ ఉంది. మందిరానికి నాలుగు పక్కలా, నాలుగు తలుపులున్నాయి. పై మొదటి అంతస్తులో రెండు గదులున్నాయి. ప్రస్తుతం వీటిని చిల్డ్రెన్ సెంటర్, లైబ్రరి, ఆశ్రమ ఆఫీసుల కోసం ఉపయోగిస్తున్నారు. మాస్టరుగారి అనుమతితో, జోనల్–ఇన్–చార్జి సో.మధు కొత్తపల్లి సహాకారంతో, 2010-2011 సం. లో భవనానికి కొన్ని మార్పులు చేసి, కొత్తగా బాత్రూంలనూ, వంటగదిని నిర్మించారు. ఇప్పుడు ఈ ఆశ్రమానికి సుమారు ఎనభైమంది సత్సంగానికి వస్తారు. నెలలోని రెండవ ఆదివారం మాత్రం, ఫుల్ డే ప్రోగ్రాం ఉంటుంది. ఈ కేంద్రంలో ఇద్దరు ప్రశిక్షకులున్నారు.

ఈ ఆశ్రమం రాజోలు, జగ్గన్నపేట, నరసాపురం, యానం వంటి సబ్ సెంటర్లకు దగ్గర్లో ఉంది. మాస్టరుగారు 1986 ఏప్రిల్ పదహారున తన భార్య, సో.సులోచనగారితో కలిసి ఈ కేంద్రాన్ని సందర్శించి, రెండురోజులు బసచేసి వెళ్ళారు.






To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org

© 2013 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.